అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 03, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :281 | పేజీలు :05

త్యాగశీలి సావిత్రిబాయి పూలే

మంత్రి కొండా సురేఖ ఘన నివాళి

03

బోనస్ నర్వస్



- ఆశతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం అమ్మిన రైతులు
- ఎప్పటికప్పుడు ధాన్యం మద్దతు ధర మాత్రమే చెల్లింపు
- బోనస్ డబ్బు కోసం రైతులకు తప్పని ఎదురుచూపులు
- వరంగల్ జిల్లాలో రైతులకు అందాల్సిన బోనస్ రూ.55.05 కోట్లు
- ఇప్పటివరకు రైతులకు చేరింది రూ.25.15 కోట్లు మాత్రమే
- ఇంకా రైతులకు రావాల్సిన బోనస్ రూ.29.89 కోట్లు
- ఇదీ సన్నధాన్యానికి బోనస్ డబ్బు చెల్లింపుల తీరు

సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామన్న సర్కార్

ప్రభుత్వానికి సన్న ధాన్యం అమ్మిన రైతులకు ఎప్పటికప్పుడు బోనస్ డబ్బు అందటం లేదు. ధాన్యానికి మద్దతు ధరతో చెల్లింపులు జరుగుతున్నప్పటికీ బోనస్ డబ్బు కోసం రైతులు నిరీక్షించాల్సి వస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం విక్రయించిన తర్వాత పదిహేను నుంచి ఇరవై రోజులు గడిచినా బోనస్ డబ్బు కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. ధాన్యం కొనుగోలు జరిగిన కేంద్రాలు మూతపడినప్పటికీ ప్రభుత్వం నుంచి తమకు బోనస్ డబ్బు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నధాన్యానికి సంబంధించి రైతులకు చెల్లించాల్సి ఉన్న బోనస్ డబ్బు మొత్తంలో యాభై శాతం కూడా చెల్లింపు జరగకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో క్వింటాకు రూ.500 బోనస్ వస్తుందనే ఆశతో ప్రభుత్వానికి సన్నధాన్యం అమ్మిన రైతులు నర్వస్ అవుతున్నారు.

– అక్షరదర్బార్, వరంగల్

02

గుట గుట !

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పేరిట అన్నదాతలకు పంట పెట్టుబడిని అందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ తరుణంలో ఉమ్మడి జిల్లాలోని రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గతానికి భిన్నంగా ఈసారి అర్హులైన వారికి అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకం అమలు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈనెల 4న రాష్ట్ర మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. పథకం అమలు విషయంలో జిల్లాలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకాలను ఖరారు చేయనున్నారు. దీంతో ఇటు అన్నదాతల్లో, అటు అధికారుల్లో అసలు ఎంతమంది మరోసారి అందుకునేందుకు అర్హులుగా మారతారని సందిగ్ధం నెలకొంది. సంక్రాంతి పండుగ తర్వాత లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారనే వార్త ఉమ్మడి జిల్లా కర్షకులను ఊరిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8, 77, 173 మందికి గతంలో సాయం అందగా, ఇప్పుడు లబ్ధిదారుల సంఖ్య తగ్గనుందనే వార్త కలవరపెడుతోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- గతంలో ఉమ్మడి జిల్లాలో 8, 77, 173 మందికి సాయం
- ఇప్పుడు తగ్గనున్న లబ్ధిదారుల సంఖ్య
- ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారు అనర్హులు
- గుట్టలు, నిర్మాణ స్థలాలు ఉన్న భూములకు నో ఛాన్స్
- రేపు మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయం
- పథకం అమలుపై మార్గదర్శకాలు ఖరారు

03

- భరోసా ఎందరికో ?
- పెట్టుబడి సాయంపై రైతుల ఆశలు

హెరిటేజ్ భవనంగా..

పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయం అభివృద్ధికి చర్యలు

- ప్రత్యేక నిధులతో పనులు
- బంగ్లాను పరిశీలించిన కుడా చైర్మన్, ఎమ్మెల్యే..

02

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

- ఈనెల 6న విచారణ రావాలని ఆదేశం
- ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో కీలక పరిణామం

02

పదిహేను రోజుల్లో ముగ్గురు

- భూపాలపల్లి జిల్లాలో భార్యాభర్త..
- హన్మకొండ జిల్లాలో మహిళ బలవన్మరణం
- మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులే కారణం
- సూక్ష్మ రుణ సంస్థల ఉచ్చులో బలవుతున్న కుటుంబాలు
- మితిమీరుతున్న మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆగడాలు
- అధిక వడ్డీలతో ఆర్థికంగా నష్టపోతున్న పలువురు

05

శుక్రవారం
03.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

బోనస్..నర్వస్!

- సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామన్న సర్కార్
- ఆశతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం అమ్మిన రైతులు
- ఎప్పటికప్పుడు ధాన్యం మద్దతు ధర మాత్రమే చెల్లింపు
- బోనస్ డబ్బు కోసం రైతులకు తప్పని ఎదురుచూపులు
- వరంగల్ జిల్లాలో రైతులకు అందాల్సిన బోనస్ రూ.55.05 కోట్లు
- ఇప్పటివరకు రైతులకు చేరింది రూ.25.15 కోట్లు మాత్రమే
- ఇంకా రైతులకు రావాల్సిన బోనస్ రూ.29.89 కోట్లు
- ఇదీ సన్నధాన్యానికి బోనస్ డబ్బు చెల్లింపుల తీరు

అక్షరదర్బార్, వరంగల్ : ప్రభుత్వానికి సన్న ధాన్యం అమ్మిన రైతులకు ఎప్పటికప్పుడు బోనస్ డబ్బు అందటం లేదు. ధాన్యానికి మద్దతు ధరతో చెల్లింపులు జరుగుతున్నప్పటికీ బోనస్ డబ్బు కోసం రైతులు నిరీక్షించాల్సి వస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం విక్రయించిన తర్వాత పదిహేను నుంచి ఇరవై రోజులు గడిచినా బోనస్ డబ్బు కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. ధాన్యం కొనుగోలు జరిగిన కేంద్రాలు మూతపడినప్పటికీ ప్రభుత్వం నుంచి తమకు బోనస్ డబ్బు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నధాన్యానికి సంబంధించి రైతులకు చెల్లించాల్సి ఉన్న బోనస్ డబ్బు మొత్తంలో యాభై శాతం కూడా చెల్లింపు జరగకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో క్వింటాకు రూ.500 బోనస్ వస్తుందనే ఆశతో ప్రభుత్వానికి సన్నధాన్యం అమ్మిన రైతులు నర్వస్ అవుతున్నారు.

- ఆశతో కొనుగోలు కేంద్రాలకు...

గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచే సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇటీవల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రైతుల నుంచి మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేసింది. మార్కెట్ లో వ్యాపారులు సన్నధాన్యానికి కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ కలిపితే వ్యాపారులు ఇస్తున్న ధర క్వింటాకు రూ.100 నుంచి రూ.200 వరకు తేడా ఉండటంతో రైతులు తమ సన్నధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తెచ్చి అమ్మారు. మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ప్రభుత్వం నుంచి అందుతుందని ఆశించారు. తీరా అనుకున్న విధంగా సన్నధాన్యం రైతులకు ఎప్పటికప్పుడు బోనస్ డబ్బు చెల్లింపు జరగటం లేదు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి మద్దతు ధరతో డబ్బును పౌరసరఫరాల సంస్థ వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. ఇదే సన్నధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బు మాత్రం రోజులు గడిచినా రైతులకు అందటం లేదు. రైతులకు మద్దతు ధర పౌరసరఫరాల సంస్థ ద్వారా చెల్లింపు జరుగుతుండగా బోనస్ డబ్బును పౌరసరఫరాల శాఖ నుంచి చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మద్దతు ధర చెల్లించిన సన్న ధాన్యం జాబితా పౌర సరఫరాల సంస్థ నుంచి పౌరసరఫరాల శాఖకు చేరుతుండగా బోనస్ డబ్బు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుండటం సన్నధాన్యం అమ్మిన రైతులను కలవర పెడుతోంది.

- యాభై శాతం లోపే అందిన వైనం

ఉదాహరణకు వరంగల్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తే ఇక్కడ రైతులు విక్రయించిన సన్నధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బు మొత్తంలో యాభై శాతం లోపే చెల్లింపు జరిగింది. ఈ జిల్లాలో ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో 190 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసింది. ఇప్పటివరకు సుమారు 1.13 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు జరిగితే ఇందులో సన్నం ధాన్యం సుమారు 1.10 లక్షల టన్నులు ఉన్నట్లు తెలిసింది. ఈ సన్నధాన్యానికి సంబంధించి రైతులకు రూ.55.05 కోట్లకుపైగా బోనస్ డబ్బు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఇందులో కేవలం రూ.25.15 కోట్లకు పైగా మాత్రమే బోనస్ డబ్బు రైతులకు అందటం గమనార్హం. ఇంకా రూ.29.89 కోట్లకు పైగా రైతులకు బోనస్ డబ్బు రైతులకు అందాల్సి ఉంది. సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ఇరవై రోజులు గడిచినప్పటికీ తమకు బోనస్ డబ్బు అందలేదని తాజాగా వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇక్కడ ధాన్యం కొనుగోలు జరిగిన కేంద్రాలు మూతపడినా వీటిలో సన్న ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ డబ్బు అందకపోవడం ప్రస్తుతం చర్చనీయమైంది.

కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు

- ఈనెల 6న విచారణ రావాలని ఆదేశం
- ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కీలక పరిణామం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో అవినీతి నిరోధక శాఖ తమ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈనెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే ఈడీ ఈనెల 7న విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చింది. దర్యాప్తులో భాగంగా ఏసీబీ ఇప్పటి వరకు కేసు ఫిర్యాదుదారు అయిన పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి సమాచారం సేకరించింది. వాటి ఆధారంగా ఈ కేసులో నిందితులకు నోటీసులు జారీ చేస్తోంది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఏ–1గా, అప్పటి పురపాలకశాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్ ఏ–2గా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏ–3గా ఎఫ్ఐఆర్లో పేర్కొంది. అందులో భాగంగానే విచారణ కోసం కేటీఆర్కు నోటీసులు జారీచేసింది.

రంగంలోకి ఈడీ..

మరోవైపు ఈ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ ఇప్పటికే హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దానిపై గతనెల 31న విచారణ జరిపిన హైకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కేటీఆర్ను అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే దర్యాప్తు జరుపుకునేందుకు అనుమతి ఇచ్చింది. గత విచారణలో కేటీఆర్ పిటిషన్‌పై ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ ఒప్పందం కోసం సరైన అనుమతులు లేకుండానే రూ.54 కోట్లు చెల్లించాలని ఏసీబీ పేర్కొంది. అందులోనూ రూ.46 కోట్లను బ్రిటీష్ పౌండ్ల రూపంలో చెల్లించారని ఇందుకు ఆర్బీఐ నిబంధనలు పాటించలేదని కూడా ఏసీబీ న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చింది. విచారణ అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్‌లో ఉంచి అప్పటి వరకు కేటీఆర్ను అరెస్ట్ చేయవద్దని సూచించింది. మరోవైపు ఈ కేసులో విదేశీ చెల్లింపుల వ్యవహారం కూడా ముడిపడి ఉండటంతో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగింది. కేసులో ముగ్గురు నిందితులైన కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి నోటీసులు జారీచేసింది. అయితే నిన్న ఈడీ ముందుకు రావాల్సిన బీఎల్ఎన్ రెడ్డి ఈనెల 8న వస్తానని తెలిపిన సంగతి తెలిసిందే.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : జనగామ ఫ్లైఓవర్ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అదే సమయంలో హైదరాబాద్ నుంచి పాలకుర్తికి వస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన వారిని పరామర్శించి, 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం సంబంధిత వైద్యులతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

ఎల్ఓసీ అందజేత

మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వై.సుందరయ్యకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ఓసి రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదపడుతుందన్నారు.

ఎనిమిది మందితో ఆలయ ట్రస్టు బోర్డు

- ఎమ్మెల్యే రేవూరిని కలిసిన కుంకుమేశ్వర స్వామి ఆలయ బోర్డు కమిటీ సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ బోర్డు సభ్యులు

అక్షరదర్బార్, పరకాల : ఎనిమిది మంది సభ్యులతో ప్రభుత్వం హనుమకొండ జిల్లా పరకాల లోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డును నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. కొలుగూరి రాజేశ్వర్ రావు, రంగు సరోజ, కందుకూరి శ్రీధర్, తోట రవి, గోవింద సంధ్య, పరజపత్ స్వలారం, జి నవీన్ కుమార్, కోమలపల్లి నాగభూషణ శర్మ ఈ ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరిలో నాగభూషణ శర్మ ఎక్స్ అఫీషియో మెంబర్ గా కొనసాగుతారు. ట్రస్ట్ బోర్డులోని సభ్యులు త్వరలో ఒకరిని చైర్మన్ గా ఎన్నుకుంటారని తెలిసింది. కొలుగూరి రాజేశ్వర్ రావు చైర్మన్ గా నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. తమను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించడం పట్ల కొలుగూరి రాజేశ్వర్ రావు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన వారు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని శుక్రవారం కలిశారు.

హెరిటేజ్ భవనంగా..

- పాత కలెక్టర్ కార్యాలయం అభివృద్ధికి చర్యలు
- బంగ్లాను పరిశీలించిన కుడా చైర్మన్, ఎమ్మెల్యే..

అక్షరదర్బార్, హనుమకొండ: సుబేదారిలోని పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. కార్యాలయంతోపాటు పరిసరాలను గమనించారు. క్యాంప్ కార్యాలయాన్ని హెరిటేజ్ భవనంగా 'కుడా' ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసే దిశగా మరమ్మత్తు చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి గల అవకాశాలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుటగుట..!

రైతు భరోసా ఎందరికో ?

- పెట్టుబడి సాయంపై రైతుల ఆశలు
- గతంలో ఉమ్మడి జిల్లాలో 8, 77, 173 మందికి సాయం
- ఇప్పుడు తగ్గనున్న లబ్ధిదారుల సంఖ్య
- ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారు అనర్హులు
- గుట్టలు, నిర్మాణ స్థలాలు ఉన్న భూములకు నో ఛాన్స్
- రేపు మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయం
- పథకం అమలుపై మార్గదర్శకాలు ఖరారు



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పేరిట అన్నదాతలకు పంట పెట్టుబడిని అందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ తరుణంలో ఉమ్మడి జిల్లాలోని రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గతానికి భిన్నంగా ఈసారి అర్హులైన వారికి అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకం అమలు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈనెల 4న రాష్ట్ర మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. పథకం అమలు విషయంలో జిల్లాలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకాలను ఖరారు చేయనున్నారు. దీంతో ఇటు అన్నదాతల్లో, అటు అధికారుల్లో అసలు ఎంతమంది మరోసారి అందుకునేందుకు అర్హులుగా మారతారని సందిగ్ధం నెలకొంది. సంక్రాంతి పండుగ తర్వాత లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారనే వార్త ఉమ్మడి జిల్లా కర్షకులను ఊరిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8, 77, 173 మందికి గతంలో సాయం అందగా, ఇప్పుడు లబ్ధిదారుల సంఖ్య తగ్గనుందనే వార్త కలవరపెడుతోంది.

రెండు పంటలకు రూ. 15వేలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ. 5 వేల పెట్టుబడి సాయాన్ని భూమి ఉన్న ప్రతి రైతుకు అందించింది. ఏడాదిలో రెండు పంటలకు పది వేలు ఖాతాల్లో జమ చేసింది. దీంతో అన్నదాతలు పంటల సాగు సమయంలో ఎరువులు సహా కూలీలకు ఈ మొత్తాన్ని వినియోగించుకున్నారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ప్రచారంలో ఈ సాయాన్ని రైతు భరోసా పేరిట ఎకరానికి రూ. 7,500 చొప్పున అందిస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ఏడాదికి రెండు పంటలకు రూ. 15వేల ఆర్థికసాయం అందిస్తామని చెప్పింది. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఈ రైతు భరోసాను తెరమీదికి తీసుకొచ్చింది.

తర్జనభర్జన

ఆరు నెలల కిందటే జిల్లాలవారీగా రైతు భరోసాకు సంబంధించిన సమీక్షలను మంత్రుల ఆధ్వర్యంలో కొనసాగించారు. నూతన సంవత్సరం సంక్రాంతి కానుకగా ఈసారి ఈ పథకాన్ని వర్తింపజేయాలనే ఆలోచనతో ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. దీంతో గతానికి భిన్నంగా గుట్టలు, నిర్మాణ స్థలాలు ఉన్న భూములకు భరోసా ఇవ్వమనే సంకేతాన్ని సర్కారు ఇచ్చింది. దీంతోపాటు ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారికి అందించే విషయంలోనూ పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడున్న రైతుల్లో ఎంత మందికి రైతు భరోసా కేటాయిస్తారనేది త్వరలోనే తేలనుంది. జిల్లాలవారీగా మాత్రం వ్యవసాయశాఖ అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో 5 ఎకరాలు, 10 ఎకరాలు, ఆపై ఎకరాలు ఉన్న వారి వివరాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు.

ఉమ్మడి జిల్లాలో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8, 77, 173 మంది రైతుభరోసాకు అర్హులుగా ఉన్నారు. హన్మకొండ జిల్లాలో 1, 50, 982 మంది, వరంగల్‌లో 1, 54, 405, జయశంకర్ భూపాలపల్లిలో 1, 16, 574 మంది, ములుగులో 76, 692మంది, జనగామలో 1, 85, 937 మంది, మమబూబాబాద్ జిల్లాలో 1, 92, 583 మంది రైతులకు గత యాసంగిలో రూ. 880 కోట్ల మేరకు రైతు భరోసా అందింది. ఈ వానాకాలం సీజన్ లో ప్రభుత్వం భరోసా కల్పించకపోవడంతో అప్పటి నుంచి రైతులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు.



నివాలులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ..

అక్షర దర్బార్ సంగెం : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంగెం పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులుడు వేల్పుల కుమారస్వామి తండ్రి చేరాలు యాదవ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై చేరాలు యాదవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అల్లం భాస్కర్ రెడ్డిని చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, మాది జెడ్పిటిసి గూడా సుదర్శన్ రెడ్డి, పసునూరి సారంగపాణి, గన్ను సంపత్, దోపతి సమ్మయ్య, పెళ్లి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న తక్కళ్లపల్లి రవీందర్ రావు

ఎమ్మెల్యే దొంతితోనే నర్సంపేట అభివృద్ధి

పీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణ అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితోనే సాధ్యమని పీసీసీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. శుక్రవారం 20వ వార్డులో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సట్ల వీరయ్య, గజ్జల మహేందర్, నర్సయ్య, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్, రఘు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు

- ఆగి ఉన్న టిప్పర్ ను వెనక నుంచి ఢీకొన్న మరో టిప్పర్
- కేటీకే ఓసీపీ-3 గనిలో ఘటన

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి కేటీకే ఓసీపీ-3 గనిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వోల్వో టిప్పర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. కేటీకే ఓసీపీ-3 గని నుంచి ఎస్వీఈసీ కంపెనీకి చెందిన వోల్వో టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున త్రీ వే జంక్షన్ వద్ద ఆగి ఉన్న టిప్పర్ ను వెనక నుంచి మరో టిప్పర్ వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఎండీ అన్వర్ పాషా తీవ్రంగా గాయపడగా, స్థానికులు ఆస్పత్రికి తరలించారు

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

అక్షర దర్బార్,మహాదేవపూర్ : కాళేశ్వరం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు శుక్రవారం హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, స్టీల్ ప్లేట్లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్ఎం రాజేందర్, రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

హమాలీల పట్ల నిర్లక్ష్యం తగదు

ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్

అక్షర దర్బార్, కేసముద్రం: సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మోకాళ్లపై నిల్చోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థల ద్వారా సరుకును సకాలంలో అందజేయడంలో హమాలీలు కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పెంచిన రేట్ల జీవోను అమలు చేయాలని, సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే బోయిన లక్ష్మి నరసయ్య,రాజు, యాకయ్య, శ్రీను, వెంకన్న, రమేష్, గణేష్, రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల, కలెక్టర్ ప్రావీణ్య

చదువుల తల్లి సావిత్రీబాయి

- పూలే జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం
- ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- కేయూ ఎస్‌డీఎల్‌సీఈలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

అక్షరదర్బార్, హన్మకొండ: బాలికల విద్య కోసం జీవితాన్ని అర్పించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఆవరణలోని ఎస్‌డీఎల్‌సీఈ లో సావిత్రి బాయీ పూలే 194వ జయంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరమైన పరిణామం అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సావిత్రి బాయీ పూలే చిత్రపటానికి కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నివాళులర్పించారు. పలువురు మహిళా ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కేయూ వైస్ ఛాన్సెలర్ ప్రతాప్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్ ఉన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బాలికా విద్య కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం సావిత్రీ బాయి పూలే జయంతి (మహిళా ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు పూలే దంపతులు తమ జీవితాన్ని సైతం లెక్కచేయలేదని గుర్తుచేశారు. అనంతరం పలువురు టీచర్లను సన్మానించారు.

మహదేవపూర్ లో..

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో, సామాజిక ఆసుపత్రిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటరాజబాబు, జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, పాన్ ఆన్ కారి ప్రభాకర్, పెంద్యాల నరసింహస్వామి, కలికోట దేవేందర్ పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

అక్షర దర్బార్, నల్లబెల్లి: మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి,నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాలఅశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మాలోత్ మోహన్, కొమురరెడ్డి ,నాయకులు వడ్లురి రమేష్ ,అంగోత్ రఘు ,కొండ నారాయణ, పోలుదాసరి శంకరయ్య, బోట్ల మొగిలి, రమేష్, చోటమియా ప్రభాకర్ రావు పాల్గొన్నారు

కేసముద్రంలో..

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దళిత, బహుజన, స్త్రీ జనోద్ధరణకు, మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్ పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి

అక్షర దర్బార్,శాయంపేట : మహిళా అభ్యున్నతికి సావిత్రి బాయి పూలే చేసిన సేవలు మరువలేనివవి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మండల నాయకులు చిందం రవి, మారపల్లి రాజేందర్, వరదరాజు, రఫీ, ప్రపంచ రెడ్డి, వీరన్న, రాము, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

త్యాగశీలి సావిత్రిబాయి పూలే

మంత్రి కొండా సురేఖ ఘన నివాళి

అక్షరదర్బార్, హైదరాబాద్: మహిళా సాధికారతకు పర్యాయపదం సావిత్రీబాయి పూలే అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని తన నివాసంలో పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మహిళలపై తీవ్ర అణచివేత, వివక్ష కొనసాగుతున్న ఆ కాలంలోనే మహిళలకు విద్య కోసం, స్త్రీజాతి విముక్తి కోసం పోరాడి ధీర వనితగా సావిత్రీబాయి పూలే ఖ్యాతిగడించారని అన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి సురేఖ

డిసెంబర్ లో 74 శాతం బొగ్గు ఉత్పత్తి

భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి ఏరియాలో డిసెంబర్ నెలలో 5.42 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గానూ 4.02 టన్నుల బొగ్గు ఉత్పత్తిని (74 శాతము) సాధించినట్లు భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జీఎం కాన్ఫరెన్స్ హాల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బొగ్గు రవాణా 5.42 టన్నుల లక్ష్యానికి గానూ 2.35 టన్నులు రవాణా చేసినట్లు తెలిపారు. కారుణ్య నియామకాలు వెంటవెంటనే ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మికులకు క్వార్టర్లను పారదర్శకంగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి గనుల వారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణానికి చెందిన వ్యాపారస్తులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, కొండ్లె రమణయ్యలు శుక్రవారం అక్షర దర్బార్ పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర దర్బార్ పత్రిక అచిరకాలంలోనే ప్రజల మన్ననలను పొందుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై వార్తలు ప్రచురిస్తుందని తెలిపారు. ప్రజల పక్షాన వార్తలు ప్రచురిస్తున్న అక్షర దర్బార్ యజమాన్యానికి, పత్రిక విలేకరులకు అభినందనలు తెలిపారు.

అక్రమంగా మాంజా విక్రయాలు

- * కాజీపేటలో టాస్క్ ఫోర్స్ దాడులు
- * నలుగురు నిందితుల అరెస్ట్
- * రూ.2.30 లక్షల విలువైన 115 కట్టలు స్వాధీనం

అక్షరదర్బార్, కాజీపేట: మాంజా (పతంగులు ఎగరడానికి ఉపయోగించే దారం) అక్రమ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం కాజీపేట పరిధిలో శుక్రవారం దాడులు నిర్వహించింది. రూ.2.30 లక్షల విలువైన 115 కట్టలు స్వాధీనం చేసుకొని శినిగరపు అరవింద్, యూసుఫ్, శ్రీనాథ్, సల్మాన్‌ను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తుతోపాటు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కాజీపేట పీఎస్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్, ఎస్సై దిలీప్ , టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు.

న్యూ విజన్ స్కూల్లో..

అక్షర స్కూల్లో పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

నల్లబెల్లి మండల కేంద్రంలో..

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపాలనలోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్చ, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజాప్రభుత్వ పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

మృతుల కుటుంబాలకు బొంపల్లి పరామర్శ

అక్షరదర్బార్, పర్వతగిరి: పర్వతగిరి మండలంలోని మాల్యతండాలో మృతి చెందిన పాల్త్య రాజారాం, బానోతు సాలి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు శుక్రవారం పరామర్శించారు. రాజారాం, బానోతు సాలి అనారోగ్యంతో మరణించారు. వారి ఇండ్ల వద్ద బొంపెల్లి దేవేందర్ రావు భౌతిక దేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్య శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బానోతు హము, వార్డు మెంబర్ నరసింహ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సోమ, సీనియర్ నేతలు భూక్య పంతులు, లాలు, ఈర్య పాల్గొన్నారు.

మితిమీరుతున్న మైక్రో ఫైనాన్స్ ఆగడాలు

పదిహేను రోజుల్లో ముగ్గురి ఆత్మహత్య

- **కిస్తీలు కట్టాలంటూ ఫైనాన్స్ కంపెనీల ఉద్యోగుల వేధింపులు**
- **ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న వైనం**
- **సమయానికి డబ్బులు లేక.. రుణాలు కట్టలేక.. ఉక్కిరిబిక్కిరి అవుతున్న బాధితులు**
- **వేధింపులు భరించలేక భూపాలపల్లి జిల్లాలో భార్యాభర్తలు ఆత్మహత్య..**
- **హన్మకొండ జిల్లాలో మహిళ బలవన్మరణం**
- **మరణాలకు మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులే కారణం**
- **సూక్ష్మ రుణ సంస్థల ఉచ్చులో బలవుతున్న కుటుంబాలు**
- **యథేచ్ఛగా ఫైనాన్స్ సంస్థల ఆగడాలు**
- **అధిక వడ్డీలతో ఆర్థికంగా నష్టపోతున్న అమాయక ప్రజలు**

అక్షరదర్బార్, వరంగల్: మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసి అధిక వడ్డీకి రుణాలు ఇస్తున్నాయి. పెద్ద నగరాలతోపాటు పట్టణాల్లో బ్రాంచీలు తెరిచి పేదలు, మధ్య తరగతి వారి ఆర్థిక అవసరాలు, బలహీనతలను ఆసరాగా తీసుకుని వ్యాపారం సాగిస్తున్నాయి. మహిళలే టార్గెట్‌గా, వారిని గ్రూపులుగా చేసి అప్పులు ఇస్తున్నాయి. ఒకరు కట్టకుంటే మిగతా వారంతా కలిసి కట్టాలనే నిబంధనలు పెడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాయి. ఒకవేళ వాయిదాలు కట్టలేకపోతే.. చస్తే .. చావండీ.. డబ్బులు మాత్రం కట్టండి.. అంటూ తీవ్రంగా వేధింపులకు దిగుతున్నాయి. ఈ సూక్ష్మ రుణ సంస్థల ఉచ్చులో చిక్కి వేలాది కుటుంబాలు విలవిలలాడుతున్నాయి. సంపాదించే కాసింత కూడా వడ్డీలకే సరిపోవడంలేదంటూ కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. మరికొన్ని కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నాయి. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇరవై రోజుల వ్యవధిలోనే ముగ్గురు బలవన్మరాలకు పాల్పడటం కలకంరేపింది. అందులో ఇద్దరు భార్యభర్తలు కావడం గమనార్హం.

లక్ష్యానికి తూట్లు..

పేదలకు తక్కువ మొత్తంలో రుణాలు సులువుగా అందించడం, ఆర్థిక చేయూత ద్వారా పేదరికం తగ్గించడం మైక్రోఫైనాన్స్ వ్యవస్థల అసలు లక్ష్యం. వ్యక్తులు కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి, విస్తరించడానికి సూక్ష్మ రుణాలు తోడ్పడాలి. కానీ ఇక్కడ అందుకు పూర్తి భిన్నంగా జరుగుతోంది. అసలు లక్ష్యం పక్కదారి పడుతోంది. రూ. 8 వేల నుంచి 50 వేల వరకు మహిళలకు రుణాలు ఇస్తున్నాయి. రుణాలు ఇచ్చే సమయంలోనే కాల పరిమితిని బట్టి 35 శాతం వరకు వడ్డీ పడుతుందని ఒప్పంద పత్రంలోనే పేర్కొంటున్నాయి. ఒక్కో సంస్థ ఒక్కో రకంగా డాక్యుమెంట్, ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, బీమా వంటి వాటి పేరిట 2,500 నుంచి 4,000 వరకు రుణంలో ముందే కోత పెడుతున్నాయి. అన్నీ కలిపి లెక్కేస్తే సుమారు 50 శాతం దాకా వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. ఈ అధిక వడ్డీ భారం భరించలేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ఆవేదనతో ప్రాణాలు తీసుకుంటున్నారు.

భార్యాభర్తల ఆత్మహత్య

భూపాలపల్లి జిల్లాలోని కమలాపూర్ గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్ (37), చందన (32) దంపతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. గ్రామాల్లో కొంతమంది మహిళలను గ్రూపుగా ఏర్పరచి ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులు రుణాలిస్తుంటారు. కొన్ని నెలల క్రితం చందన సభ్యురాలిగా ఉన్న సంఘంలోని సభ్యులంతా కలిసి రూ.2.50 లక్షల అప్పు తీసుకున్నారు. ఈ రుణానికి ప్రతి వారం రూ. 200 కిస్తీ కట్టాలి. కొన్నాళ్లు సక్రమంగానే చెల్లించారు. కానీ భర్త, పిల్లలు అనారోగ్యాల బారిన పడడంతో చందన కొన్ని నెలలుగా కిస్తీ కట్టలేకపోతుంది. దీనిపై ఫైనాన్స్ యజమాని ఒత్తిడి చేయడంతో భార్యాభర్తలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో చందన డిసెంబరు 6న గడ్డి మందు తాగగా ఇరుగు పొరుగు వారు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితిపై ఆందోళనతో దేవేందర్ అదే నెల 20న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చందన 31న మృతి చెందగా, పది రోజుల వ్యవధిలో తల్లితండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలు ఒంటరిగా మిగిలిపోయారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన అంగడి ఎలేంద్ర (35), ఉపేందర్ భార్యభర్తలు. భార్య ఎలేంద్ర కూలీ పనులకు వెళ్తుండగా, భర్త ఉపేందర్ మాంసం దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం ఆరేళ్ల కిందట ఓ ఫైనాన్స్ సంస్థ నుంచి రూ. 15 లక్షల రుణం తీసుకున్నారు. ఇప్పటి వరకు మూడు లక్షలు వరకు బకాయిలు చెల్లించారు. తర్వాత ఆర్థిక ఇబ్బందులతో కిస్తీలు చెల్లించలేకపోయారు. ఫైనాన్స్ వారు గురువారం ఇంటికి నోటీసులు అంటించడంతో ఇంటిని స్వాధీనం చేసుకుంటారని మనస్థాపం చెందిన ఎలేంద్ర హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎల్కుర్తిలోని తన పుట్టింటికి వచ్చారు. తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లడంతో ఇంటి ముందు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పొలం నుంచి వచ్చిన తల్లిదండ్రులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారని ధర్మసాగర్ ఎస్సై జానీ పాషా తెలిపారు.

అంతా మా ఇష్టమే..!

- **ఆ క్వారీలో నిబంధనలకు నీళ్లు**
- **గోదావరిలోనే బాజాప్తా లోడింగ్**
- **ఏ ప్రభుత్వంలోనైనా ఆ కాంట్రాక్టర్లదే హవా**
- **ఆ క్వారీతో గ్రావిటీ కెనాల్ కు ముప్పు**
- **పట్టించుకోని సంబంధిత అధికారులు**

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఆ క్వారీలో అంతా వారిష్టమేనట.ఇక్కడంతా మేం చెప్పిందే వేదమని మాకు స్వపక్ష,ప్రతిపక్ష నాయకులంతా తెలుసనీ బరితెగించి ఇసుకను అడ్డోగోలుగా తవ్వుతూ తరలిస్తున్నట్లుగా సమాచారం.క్వారీలను మెయింటేన్ చేయడంలో వారు ఆరితేరిన వ్యక్తులు కావడంతో ఏ ప్రభుత్వంలోనైనా సరే ఆ కాంట్రాక్టర్లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుండడం విశేషం.ఇది తప్పనీ ప్రశ్నించే ఎంతటి వ్యవస్థనైనా సరే మొదగా వారు వీరు తెలుసనీ బెదిరించడం ఆ తర్వాత రాయబారానికి రావడం వారికి వెన్నెతో పెట్టిన విద్యనట .ఇంతలా ఆ క్వారీని నిబంధనలకు విరుద్ధంగా నడిపించుకుంటుండగా మిన్నకుండిపోవడం ఆయా శాఖల వంతుగా మారుతున్నది. కాగా ఆ కాంట్రాక్టర్ల ధన దాహ్టీకానికి కాస్తా అన్నారం బ్యారేజీ, గ్రావిటీ కెనాల్ కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుండగా పట్టించుకునే వారు లేకపోవడమనేది నగ్న సత్యమనే చెప్పుకోవచ్చు.

గోదావరిలోనే బాజాప్తా లోడింగ్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోదావరిలోని ఇసుకను బయటికి తీసుకువచ్చి డంపింగ్ చేయాలి.డంపింగ్ చేసిన ఇసుకను లారీల ద్వారా తరలించాల్సి ఉంటుంది.అయితే ఆ క్వారీ ఓనర్లు ఇక్కడంతా ఆ రూల్స్ జాన్తానై అంటూ దర్జాగా గోదావరిలోనే మట్టిరోడ్డు వేసి లోడింగ్ చేస్తుండడం చర్చనీయాంశమనే చెప్పుకోవచ్చు.ఇంతలా గోదావరి తీరానా బరితెగించి ఇసుకను తవ్వుకుంటూ పోతున్న ఆ క్వారీ ఓనర్లపై సంబంధిత టీజీఎండీసీ,మైనింగ్,ఇరిగేషన్ శాఖల అధికారులు కన్నెత్తి కూడా చూడకపోతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా శాఖల సంయుక్త అనుమతులతోనే ఆ క్వారీ కాంట్రాక్టర్లు బరితెగిస్తున్నారని వారికి వచ్చే ఆమ్దానీలో సగభాగం ఆయా శాఖల అధికారులకు చేరుతాయని అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే..

గ్రావిటీ కెనాల్ మీదుగా ఇసుక లారీలు

కాళేశ్వరం ప్రాజెక్ట్ భాగంగా నిర్మించిన లక్ష్మీ పంప్ హౌజ్ నుండీ నీటిని అన్నారం బ్యారేజీకి తరలించడానికి గ్రావిటీ కెనాల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన విషయం విధితమే.పాలిటిక్స్ లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ అనేది సెన్సిటివ్ అంశంగా మారడంతో గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం ఎప్పటికప్పుడూ ఆ ప్రాజెక్ట్ తీరుపై ఆరా తీస్తూ గమనిస్తున్నారు. అయితే ఆ గ్రావిటీ కెనాల్ కెపాసిటీ ప్రకారం టూ వీలర్స్,ఫోర్ వీల్స్ వెహికిల్స్ లాంటి పర్యాటక చిన్న వెహికిల్స్ మాత్రమే వెళ్లాల్సింది ఉండగా వ్యవస్థనే శాసిస్తున్న ఆ క్వారీ కాంట్రాక్టర్ తన పలుకుబడిని ఉపయోగించుకుని బాజాప్తా ఇసుక లారీలనే పంపిస్తున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఆ గ్రావెటీ కెనాల్ కుంగిపోయే అవకావముండగా పట్టించుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేముంటుందబ్బా అంటూ పలువురు పలు రకాలుగా ఆలోచనలు చేస్తున్నారు.